మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

## చౌక ధర దుఖణలలో ఇ పాస్ మిషన్ సక్రమంగా నిర్వహించాలి



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 365 ఆదివారం 25 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4



### పాక్ హైకమిషన్ ఉద్యోగితో

## జ్యోతికి సంబంధాలు

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారతదేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్ నిఘా సంస్థలకు చేరవేస్తున్నారన్న ఆరోపణలపై అరెస్టయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు విచారణలో కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి. యూట్యూబ్ వీడియోల చిత్రీకరణ పేరుతో దేశంలోని 2లో..

### సముద్రంలో మునిగిన

## రెండు ఓడలు



**427 మంది రోహింగ్యాలు జలసమాధి?**

మన గళం డెస్క్ : మయన్మార్ తీర ప్రాంతంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులతో వెళ్తున్న రెండు ఓడలు మునిగిపోయాయి. ఈ ఘోర దుర్ఘటనల్లో సుమారు 427 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని ఐక్యరాజ్య 2లో..




# బాంబు కలకలం

- బీసెంట్ రోడ్‌కు బాంబ్ బెదిరింపు కాల్
- రైల్వే స్టేషన్‌కు బాంబు బెదిరింపు
- ఎక్కడా బాంబ్ ఉన్న ఆనవాళ్లు లేక పోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు

మన గళం, విజయవాడ : నగరంలో బాంబు కలకలం రేగింది. బీసెంట్ రోడ్‌కు బాంబ్ బెదిరింపు కాల్ వచ్చింది. కంట్రోల్ రూంకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి బాంబ్ ఉన్నట్లు బెదిరించాడు. దీంతో వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ బీసెంట్ రోడ్‌లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బీసెంట్ రోడ్‌లోని షాపులు, తోపుడు బండ్లను బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేసింది. అయితే ఎక్కడా బాంబ్ ఉన్న ఆనవాళ్లు లేక పోవడంతో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి బాంబు లేకపోవడంతో నేటి మధ్యాహ్నం నుంచి యధావిధిగా బీసెంట్ రోడ్‌లో వ్యాపారాలకు అనుమతి ఇచ్చారు పోలీసులు. అలాగే కంట్రోల్ రూమ్‌కు వచ్చిన



ఫోన్‌కాల్‌పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు చేశారు అనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే విజయవాడలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న బీసెంట్ రోడ్‌లో నిత్యం వేలాది మంది జనసంచారం ఉంటుంది. వందలాది షాపులు ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటాయి. అయితే ఈరోజు 9:30 గంటల ప్రాంతంలో విజయవాడ పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్ 2లో..

### భారత్‌లో చొరబాటుకు


## పాకిస్థానీ యత్నం



మన గళం, న్యూఢిల్లీ : భారత భూభాగంలోకి చొరబడేందుకు యత్నించిన పాకిస్థాన్ వ్యక్తిని సరిహద్దు భద్రతా దళాలు కాల్చిచంపాయి. శుక్రవారం అర్ధరాత్రి (అంటే తెల్లవారితే శనివారం) గుజరాత్ లోని బనస్కాంత్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసు 2లో..

### దేశంలో కొవిడ్ కొత్త

## వేరియంట్స్ కలకలం..!



మన గళం, న్యూఢిల్లీ : దేశంలో కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. పలుచోట్ల కొవిడ్ కొత్త వేరియంట్‌లను అధికారులు గుర్తిస్తున్నారు. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న వేళ కొత్త వేరియంట్‌లు వెలుగుచూస్తుండటం కలకలం రేపుతోంది. 2లో..

## ఏపీలో క్షీణించిన శాంతి భద్రతలు


మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ముఖ్యంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. శనివారం విజయనగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకనీస సౌకర్యాలను కల్పించడం, ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయక చేతులెత్తుస్తుందని విమర్శించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేసిన ప్రశ్నలకు కూటమి నేతలు సమాధానాలు చెప్పాలని 2లో..



## పోలవరం డెడ్ స్టోరేజీ నీటి ఎత్తిపోతలపై తెలంగాణ అభ్యంతరం

**గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ**

మన గళం, హైదరాబాద్ : పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో



2లో..

పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర



### ఫ్లాప్ సినిమాకు ఇంత

## హడావుడి అవసరమా

మన గళం, అమరావతి : సినీ ఇండస్ట్రీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇవ్వడంపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని మండిపడ్డారు. సినిమా వాళ్లను బెదిరించడానికి మీరు ఎవరు? అసలు వాళ్ల సమస్య ఏంటో మీకు తెలుసా అని ప్రశ్నించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి పేర్ని నాని శనివారం నాడు మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు తక్కువ ధరకే సినిమాలు చూడాలని అప్పటి జగన్ ఆకాంక్షించారని .. కానీ ఇప్పటి కూటమి

### ఈ ప్రాంతాలకు

## 3 రోజులు భారీ వర్షాలు



మన గళం, అమరావతి : నైరుతి రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ మధ్య తూర్పు మధ్య అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, లక్షద్వీప్ ప్రాంతం మొత్తం, కేరళ, మాహే, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతంలోని మిగిలిన ప్రాంతాలు, తమిళనాడులోని అనేక ప్రాంతాలు, నైరుతి, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ మధ్య ఉత్తర బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు.. మిజోరంలోని కొన్ని 2లో..



### కడపలో ఘోర

## రోడ్డు ప్రమాదం

మన గళం, కడప జిల్లాలోని గువ్వల చెరువు ఘాట్ ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. దాదాపు 14 కిలోమీటర్ల పైబడి ఉండే ఈ ఘాట్‌లో పదికి పైగా మలుపులు ఉన్నాయి. ఆ మలుపుల వద్ద స్పీడ్ కంట్రోల్ చేసుకోలేక ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అలాంటి సంఘటన ఇప్పుడు మరొకటి జరిగింది. బెంగళూరు నుంచి బద్వేల్‌లోని సొంత 2లో..

## పాక్ హైకమిషన్ ఉద్యోగితో జ్యోతికి సంబంధాలు

మొదటిపేజీ తరువాయి

పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించగా, గతంలో పూరీ జగన్నాథ ఆలయంతో పాటు ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయాన్ని కూడా సందర్శించినట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా, పూరీ ఆలయంపై డ్రోన్ ఎగరవేయడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. అధికార వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో జ్యోతి మల్హోత్రా పూరీకి చెందిన మరో యూట్యూబర్‌తో కలిసి శ్రీక్షేత్రాన్ని సందర్శించారు. ఆ సమయంలో ఆమె ఆలయ పరిసరాల్లో డ్రోన్‌ను ఎగురవేసినట్లు అధికారులు గుర్తించారు. శ్రీక్షేత్రంపై ఉగ్రవాదుల దృష్టి ఉందంటూ ఇటీవల కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ విషయం వెలుగులోకి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆలయంపైకి డ్రోన్‌ను ఎందుకు పంపారు, దాని ద్వారా ఎలాంటి దృశ్యాలను చిత్రీకరించారు అనే కోణంలో అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, గత సంవత్సరం ఏప్రిల్‌లో జ్యోతి మల్హోత్రా ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయాన్ని సందర్శించినట్లు మధ్యప్రదేశ్ పోలీసులు తెలిపారు. అయితే, అక్కడి విచారణలో ఇప్పటివరకు ఎలాంటి నేరారోపణలు నిర్ధారణ కాలేదని, ఆమె ఏయే ప్రాంతాలకు వెళ్లింది, ఎక్కడ బస చేసింది అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

## సముద్రంలో మునిగిన రెండు ఓడలు

మొదటిపేజీ తరువాయి

సమితి (ఐరాస) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వార్త నిజమైతే, ఇటీవలి కాలంలో సముద్రంలో జరిగిన అతి పెద్ద విషాదాల్లో ఒకటిగా ఇది నిలిచిపోతుందని ఐరాస పేర్కొంది. ఐక్యరాజ్య సమితి అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, మే 9వ తేదీన జరిగిన మొదటి ప్రమాదంలో ఒక నౌక మునిగిపోయింది. ఇందులో ప్రయాణిస్తున్న 267 మందిలో కేవలం 66 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడి ఉంటారని తెలిపింది. మిగిలిన వారు గల్లంతయ్యారు. ఆ తర్వాత మే 10వ తేదీన మరో నౌక కూడా ఇదే విధంగా ప్రమాదానికి గురైంది. ఈ రెండో నౌకలో ఉన్న వారిలో 21 మంది మాత్రమే సురక్షితంగా ఒడ్డుకు చేరారని సమాచారం. ఈ రెండు ఘటనల్లో కలిపి మొత్తం 427 మంది మరణించి ఉండవచ్చని ఐరాస అంచనా వేస్తోంది. ఈ ప్రమాదాలకు గల కచ్చితమైన కారణాలపై ఐరాసకు అనుబంధంగా పనిచేస్తున్న శరణార్థి విభాగం విశ్లేషణ జరుపుతున్నట్లు సమాచారం. మయన్మార్‌లో నివసించే రోహింగ్యాలు అనేక సంవత్సరాలుగా వివక్షకు, హింసకు గురవుతున్నారు. 2017లో మయన్మార్ సైన్యం చేపట్టిన కఠిన చర్యల కారణంగా లక్షలాది మంది రోహింగ్యాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు వలస వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. అయితే, గత ఏడాది మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు జరిగిన అనంతరం, రోహింగ్యాలపై దాడులు, అణచివేత మరింత పెరిగాయని వార్తలు వస్తున్నాయి. దీంతో, బంగ్లాదేశ్‌లోని శిబిరాల్లో ఇప్పటికే కిక్కిరిసిపోయిన జనాభా, అక్కడి దుర్భర పరిస్థితుల కారణంగా అనేకమంది రోహింగ్యాలు ఇతర దేశాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే, వారు ఏజెంట్ల మాటలు నమ్మి, ప్రమాదకరమైన సముద్ర మార్గాల ద్వారా ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు చేరుకోవాలని చూస్తున్నారు. ఇలాంటి ప్రయాణాల్లోనే తరచూ ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

## భారత్‌లో చొరబాటుకు పాకిస్థానీ యత్నం

మొదటిపేజీ తరువాయి

కుంది. ఈ విషయాన్ని భద్రతా బలగాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి. బీఎస్ఎఫ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సరిహద్దును దాటి కంచె వైపు వస్తున్న ఓ పాకిస్థాన్ వ్యక్తిని భారత జవాన్‌లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమై అతడిని నిలువరించేందుకు ప్రయత్నించారు. అక్కడే ఆగిపోవాలని హెచ్చరించారు. అయినా అతడు లెక్కచేయకుండా ముందుకు రావడంతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయాడు. పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి సరిహద్దుల్లో భద్రతను బలగాలు కట్టుదిట్టం చేశాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి 26 మంది ప్రాణాలు తీశారు. అందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. దీన్ని సహించని పాక్ సైన్యం మనపై ఎదురుదాడికి పాల్పడి భారత బలగాల చేతిలో చావుదెబ్బ తిన్నది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది

## ఏపీలో క్షీణించిన శాంతి భద్రతలు


మొదటిపేజీ తరువాయి



డిమాండ్ చేశారు. ఏడాదిన్నర కూటమి పాలనలో రూ.లక్షా 40 వేలకోట్ల అప్పు తీసుకొచ్చి ప్రజలకు ఒరగబెట్టిదేమి లేదని దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. వైసీపీ హయాంలో పాలనను ప్రజల వద్దకు చేర్చామని పేర్కొన్నారు. ఇంటివద్దకే ఫించన్లు, రేషన్ సరుకులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ నేరుగా వచ్చేవని అన్నారు.

## దేశంలో కొవిడ్ కొత్త వేరియంట్స్ కలకలం..!

మొదటిపేజీ తరువాయి




భారత్‌లో కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 లను గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కేసు ఏప్రిల్‌లో వెలుగుచూడగా.. ఎల్ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులను ఈ నెలలో గుర్తించినట్లు కన్సార్టియం తెలిపింది. ఆ కేసులు తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. మూడేళ్లలో తొలిసారి ఢిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కొవిడ్ విస్తృతి నేపథ్యంలో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. అయితే ప్రస్తుతం కరోనా కేసులు పెరుగుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. ఢిల్లీలో కేసులు పెరుగుతుండటంతో అక్కడి బీజేపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. అయితే ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' మాత్రమేనని, ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇప్పటికే స్పష్టంచేసింది.

## పోలవరం డెడ్ స్టోరేజీ నీటి ఎత్తిపోతలపై తెలంగాణ అభ్యంతరం

మొదటిపేజీ తరువాయి

జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్‌సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని ఆయన తన లేఖలో పునరుద్ఘాటించారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకుని, ఈ వివాదాస్పద ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగకుండా అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## విజయవాడలో బాంబు కలకలం




మొదటిపేజీ తరువాయి

వచ్చింది. ఫోన్ చేసిన ఓ అజ్ఞాత వ్యక్తి.. విజయవాడ బీసెంట్ రోడ్డులో బాంబులు పెట్టామని, మరికాసేపట్లో అవి పేలే అవకాశం ఉందని చెప్పి ఫోన్ కట్ చేశాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. మొత్తం నాలుగు బృందాలుగా ఏర్పడి బందర్ రోడ్డు నుంచి ఏలూరు రోడ్డు వరకు కూడా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. బీసెంట్ రోడ్డులు షాపులతో పాటు, తోపుడ బండ్లు కూడా ఎక్కువగా ఉంటాయి. దీంతో ప్రతీ బండిని బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేసింది. అయితే బాంబు ఉన్నట్టు ఎటువంటి ఆనవాళ్లు కనిపించడం లేదని పోలీసులు చెబుతున్నారు. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. మరో రెండు గంటల పాటు బాంబు స్క్వాడ్ తనిఖీలు చేసే అవకాశం ఉంది. బాంబు కాల్ నేపథ్యంలో బీసెంట్ రోడ్డులో అన్ని షాపులను మూసి వేయించడంతో పాటు ఈ రోడ్డులో సామాన్య ప్రజలు, వ్యాపారులను ఎవరినీ కూడా రానీయకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. బీసెంట్ రోడ్డులో భారీగా బందోబస్తును కల్పించారు. తనిఖీలు ముగిసే వరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకూడదని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీలు ముగిసిన తర్వాత బాంబు కాల్‌పై పోలీసులు అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది.

**- రైల్వే స్టేషన్‌కు బాంబు బెదిరింపు**

బీసెంట్ రోడ్డులో బాంబు లేదని ఊపిరిపీల్చుకున్న పోలీసులకు మరో బాంబు బెదిరింపు కాల్ ఉలిక్కిపడేలా చేసింది. విజయవాడ రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టామంటూ ఓ ఆగంతకుడు కంట్రోల్ రూమ్‌కు కాల్ చేశాడు. హిందీలో మాట్లాడటంతో అప్రమత్తమైన జీఆర్‌పీ, సీఎస్‌డబ్ల్యూ, బాంబు స్క్వాడ్ బృందాలు రైల్వే స్టేషన్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర లాతూర్ నుంచి కాల్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. బాంబు పెట్టినట్లు చెప్పిన సదరు ఆగంతకుడు ఆ తరువాత ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపు కాల్ నేపథ్యంలో స్టేషన్‌లో ప్రయాణికులను, ప్లాట్ ఫామ్‌లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

## ఇంత హడావుడి అవసరమా



ప్రభుత్వంలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని పేర్ని నాని అన్నారు. జగన్ ప్రభుత్వంలో టికెట్ల ధరలు తగ్గిస్తే అప్పుడు పవన్ కల్యాణ్ నోటికి వచ్చినట్లు మాట్లాడరని అన్నారు. సినిమా మాది మా ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటామని గతంలో పవన్ కల్యాణ్ అన్న విషయాన్ని గుర్తుచేశారు. మరి ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారంలో ఉంటే ఒక మాట.. ప్రతిపక్షంలో ఉంటే మరో మాట మాట్లాడటం సరికాదని హితవు పలికారు. పవన్ కల్యాణ్ సినిమా ఫీల్డ్‌ను ఉద్ధరిస్తారని అనుకుంటే థియేటర్ యాజమాన్యాలపైనే విచారణకు ఆదేశించారని పేర్ని నాని మండిపడ్డారు. సినిమా వాళ్లను జైలులో వేస్తామని బెదిరిస్తున్నారని.. ఇవి దివాలాకోరు రాజకీయాలు కావా అని నిలదీశారు. మీ చెప్పుచేతల్లో ఉన్న మంత్రితో సినిమా వాళ్లను బెదిరిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు సినిమా వాళ్లను బెదిరించడానికి మీరు ఎవరు? అసలు వాళ్ల సమస్య ఏంటో మీకు తెలుసా అని ప్రశ్నించారు. రాబోయే ఫ్లాప్ సినిమా కోసం ఇంత హడావుడి అవసరమా అని మండిపడ్డారు.

## ఈ ప్రాంతాలకు 3 రోజులు భారీ వర్షాలు

ప్రాంతాలకు ఈరోజు, 24 మే 2025న విస్తరించాయి. ఈ విధంగా, నైరుతి రుతుపవనాలు జూన్ 1వ తేదీ సాధారణ తేదీకి బదులుగా, నేడు, 24 మే, 2025న కేరళను తాకాయి. రాబోయే 2-3 రోజుల్లో మధ్య అరేబియా సముద్రం, మొత్తం గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, కర్ణాటకలోని మరికొన్ని ప్రాంతాలు, తమిళనాడులోని మిగిలిన ప్రాంతాలు, పశ్చిమ మధ్య ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలలోని మరికొన్ని ప్రాంతాలు.. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. మే 27వ తేదీనాటికి పశ్చిమ మధ్య దానిని ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో అల్పపీడనము ఏర్పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో దక్షిణ, నైరుతి గాలులు వీస్తున్నాయి.

## కడపలో ఘోర రోడ్డు ప్రమాదం

గ్రామానికి వస్తున్న ఓ కుటుంబం మృత్యువాత పడింది. గువ్వలచెరువు ఘాట్ లోని చింతకొమ్మదిన్నె మండలం వైపు ఉన్న నాలుగో మలుపు వద్ద ప్రమాదం సంభవించింది. యూరియా లోడ్ తో వస్తున్న లారీ వెనుక నుంచి వచ్చి కారుపైకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని కడప రిమ్స్ కు తరలించారు.

ఆదివారం
25 - 05 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక


## చౌక ధర దుఖాణలలో ఇ పాస్ మిషన్ సక్రమంగా నిర్వహించాలి

**–చౌక ధర దుఖాణం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.**



మన గళం, కర్నూలు కలెక్టరేట్ : చౌక ధర దుఖాణలలో %జు% పాస్ మిషిన్లు సక్రమంగా నిర్వహించాలని చౌక ధర దుఖాణల డీలర్లను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదేశించారు. శనివారం కర్నూలు రూరల్ మండలంలోని జి. సింగవరం గ్రామం 14 వ చౌక ధర దుఖాణం ను జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు, అనంతరం కార్డుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జి.సింగవరం గ్రామంలోని 14 వ చౌక ధర దుఖాణం ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, షాపులో ఉన్న, బియ్యము, చక్కెర, ఇతర రేషన్ ల స్టాక్ను పరిశీలించడం జరిగిందన్నారు, అనంతరం ముగ్గురు కార్డుదారుతో మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుచున్నదా? బియ్యం నాణ్యతతో ఉన్నాయా? డీలర్లు అదనంగా ఏమైనా డబ్బు వసూలు చేస్తున్నారా? డీలర్ షాపు ను నిర్దేశిత సమయానికి తెరుస్తున్నారా? అని జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. కార్డుదారులు మాట్లాడుతూ బియ్యం నాణ్యతతో ఉన్నాయని, రేషన్ షాపు నిర్ణీత వేళల్లో తెరుస్తున్నారని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల వద్దనే రేషన్ తీసుకోవాలని, రేషన్ షాపులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు తప్పనిసరిగా తెరిచి ఉంచాలని, రేషన్ షాప్ డీలర్లను ఆదేశించారు. షాప్ డీలర్ల అందరూ షాప్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, వీఆర్వో రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత



– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. యోగా మాసోత్సవం భాగంగా శనివారం ఖానా-ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని, అందరూ ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ 'యోగా' పట్ల నేడు ప్రపంచం ఆసక్తి చూపుతుందని పేర్కొన్నారు. యోగా ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటారని, కాబట్టి నగర ప్రజలందరూ యోగాను రోజువారి దినచర్యలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఖానా-ఖజానా వద్ద నగరపాలక అధ్వర్యంలో వచ్చే నెల 21 వరకు ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 7 వరకు యోగా ఆసనాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## 'యోగా' సర్వే వేగవంతం చేయాలి

**– నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్రలో ప్రజలను భాగస్వామం చేసేందుకు నిర్వహిస్తున్న సర్వేను వేగవంతం చేయాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. శనివారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా డేను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా నెలా రోజులపాటు యోగా మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న వారి వివరాలను త్వరితగతిన సర్వే చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని, మూడు రోజుల్లోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆస్తి పన్ను మదింపు సర్వే సైతం వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

## హలో బీ.సీ - ఛలో ప్రొద్దుటూరు సభను విజయవంతం చేయాలి



మన గళం,కర్నూలు సిటీ : ఈనెల 26న జరిగే హలో బీసీ- చలో ప్రొద్దుటూరు సభను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు యాదవ్ కర్నూలు లో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు ఎంతో న్యాయం చేస్తున్నాయని ఆయన మీడియా సమావేశం లో తెలిపారు. బీసీల రాష్ట్ర సదస్సుకు జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పాల్గొంటారన్నారు. బీసీలకు కులగణన చేపట్టినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ లో 47వేల కోట్ల రూపాయలు కేటాయించి... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 24 శాతం రిజర్వేషన్ నుంచి 34శాతానికి పెంచడం శుభపరిణామం అని నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమం లో నక్కలమిట్ట శ్రీనివాసులు, మద్దిలేటి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నాగరాజు కార్యాలయాన్ని సందర్శించిన విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని

**– కేశినేని చిన్ని ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎం.పి నాగరాజు**

మన గళం,కర్నూలు రూరల్ : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయవాడ ఎం.పి కేశినేని (శివనాథ్) చిన్ని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కార్యాలయాన్ని సందర్శించారు..కర్నూలు మండలం మునగాలపాడు గ్రామంలోని ఏ.సీ.ఏ క్రికెట్ గ్రౌండ్ ను పరిశీలించిన కేశినేని చిన్ని, ఎం.పి నాగరాజు ఆహ్వానం మేరకు నగరంలోని ఆయన కార్యాలయాన్ని సందర్శించారు ..ఈ సందర్భంగా విజయవాడ ఎంపీకి శాలువాతో సత్కారించి జ్ఞాపికను అందజేశారు... అనంతరం క్రికెట్ గ్రౌండ్ కి సంబందించిన పలు అంశాల పై చర్చించారు.

# జగన్ కు రానున్న 16 సంవత్సరాలు జైలు, చిప్పకూడే గతి

**– కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మన గళం,కర్నూలు సిటీ : తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రజాధనాన్ని దోచేసిన ఆర్థిక నేరగాడు, గతంలో 16 నెలలు జైలు జీవితం గడిపి, బెయిల్ పై బయటకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా తాను ఇసుక, లిక్కర్, మాఫియాలతో కోట్లాది రూపాయలు దోచేసినందులకు ఇక రానున్న 16సంవత్సరాల కాలంలో జగన్మోహన్రెడ్డి తిరిగి జైలుకు పరిమితమై, చిప్పకూడు తినడం ఖాయమని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 44 వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేసిన నేరంలో ఈ.డి. అటాచ్ చేయగా జైలుకు వెళ్లి వచ్చిన జగన్మోహన్రెడ్డి చెప్పిన కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మి ఓటువేసి గెలిపించగా జగన్ అన్ని వర్గాల ప్రజలను చిత్రహింసలపాలు చేయడమే కాకా వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. ఇలాంటి దుర్మార్గునికి ఓటు వేశామా! అని ప్రజలు ఆవేదన చెందారని, తర్వాత వారికి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పి కనీసం ప్రతిపక్ష స్థానం కూడా లేకుండా చేసి 11 సీట్లకే పరిమితం చేసి ప్యాలెస్ గోడల మధ్యకే పరిమితం చేశారంటే అధికార మదంతో జగన్ చేసిన నిర్వాకం ప్రజలు అర్థం చేసుకొని ఇంటికి సాగనంపి, రాష్ట్రం కోసం పరితపించే నారా చంద్రబాబునాయుడు కి పట్టం కట్టారన్నారు. ఆర్థికంగా దెబ్బతిన్న ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలడని గ్రహించారు కాబట్టే చంద్రబాబు నాయకత్వంలో కూటమి పార్టీలకు పట్టం కట్టి తిరుగులేని మెజార్టీనిచ్చి జగన్ను గుణపాఠం చెప్పారన్నారు. తానే మరలా అధికారంలోకి వస్తానని, అధికారులు చెప్పినట్లు వినకుంటే వారు ఎక్కడ ఉన్నా వారి అంతు చూస్తానని బెదిరింపు దోరణికి దిగిన జగన్ ఇక కలలో కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కాలేరనీ, ఆర్థిక ఉగ్రవాది జగన్ చేసిన పాపానికి రాబోయే 16 సంవత్సరాల కాలంలో శాశ్వతంగా జైలుకే పరిమితమవడం ఖాయమన్నారు. నీ కాకమ్మ కబుర్లు నమ్మి ఆంధ్రరాష్ట్ర ప్రజలు నీకు అధికారం కాదు కదా కనీసం ఈ రాష్ట్రంలో ఉండేందుకు అవకాశాన్ని ప్రజలు ఇవ్వరన్నారు. నీవు చేసిన ఆర్థిక దోపిడి కారణంగా రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మారిపోయిన తరుణంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు ఒక్కొక్క సమస్యను అధికమించి ఒక పక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమం రెండింటిని సమదృష్టితో ముందుకు తీసుకెళ్తూ అమరావతి, పోలవరం వంటి నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వచ్చేందుకు, నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు పాటుపడుతున్నారని, ఈ రోజు రాష్ట్రాన్ని తిరిగి దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు సర్వశక్తులు ఒడ్డి పనిచేస్తూ, అటు కేంద్రప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ ఒకరోజులో 8 నుండి 10 మంది కేంద్రమంత్రులను కలుసుకొని రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకు కృషిచేస్తున్నారన్నారు. వారికున్న పాలనానుభవంతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే ప్రయత్నంలో వారు సఫలీకృతులౌతున్నారనీ అలాంటి నాయకున్ని కాదనీ, రాష్ట్రాన్ని దోచేసిన జగన్ కు తిరిగి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా లేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రాబాబునాయుడు ని బలపర్చి వారికి మరింత అండగా నిలిచేందుకు ఈ మే నెల 27,28,29 తేదీలలో కడపలో జరుగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి వేలాదిగా హాజరై చంద్రబాబునాయుడు కున్న నాయకత్వబలాన్ని దేశానికి చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను ఎండియు వాహనాల ద్వారానే కొనసాగించాలి

- ఆపరేటర్లను తొలగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్. డిమాండ్.




మన గళం,కర్నూలు సిటి : గత ప్రభుత్వము ప్రజా పంపిణీ వ్యవస్థను ఎండియూ మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ ద్వారా నేరుగా ప్రజలకు సరఫరా చేశారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దుచేసి వేలాదిమంది ఆపరేటర్లను అసిస్టెంట్లను తొలగించడం దారుణమని తొలగించిన ఆపరేటర్లను అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎండియు ఆపరేటర్లు ఈ రోజు కార్మిక కర్షక భవన్ కొత్త బస్టాండ్ నందు గల సిఐటియు కార్యాలయంలో సమావేశ మయ్యారు. ఈ సమావేశానికి ఆటో యూనియన్ న్యూ సిటీ కార్యదర్శి బి రాధాకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు న్యూ సిటీ సిఐటియు కార్యదర్శి టి రాముడు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు 9 రకాల నిత్యవసర సరుకుల ను మొబైల్ డిస్పెన్సివ్ యూనిట్ (%వీణఖ%) ద్వారా ప్రజలకు పంపిణీ చేయాలని గత వైసిపి ప్రభుత్వ బ్యాంకుల నుండి ప్రతినెల ఈఎంఐ చెల్లిస్తూ మొబైల్ వాహనాలను నిరుద్యోగులకు సరఫరా చేసి వారి ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజల ఇంటి దగ్గరికి తీసుకువెళ్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచారు ప్రభుత్వం ఏ సరుకులు ఇచ్చిన ప్రజలకు అందించడంలో ఎండిఓ ఆపరేటర్ల ప్రజల మన్నలను పొందుతున్నారు అటువంటి ఎండియూ ఆపరేటర్లను అర్ధాంతరంగా జూన్ 1 నుండి తొలగిస్తున్నామని చెప్పడం చాలా చాలా బాధాకరమని వారన్నారు రాష్ట్రంలో వేలాదిగా ఉన్న ఆపరేటర్లు వారి అసిస్టెంట్ల జీవితాలు ఆగమ్య గోచరంగా తయారయ్యాయని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉన్నదని గత వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నిటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వారన్నారు ప్రజల వద్దకు రేషన్ కార్యక్రమం వల్ల ప్రజలు సంతోషించారని అయితే కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దుచేసి తిరిగి పాత వ్యవస్థని తీసుకురావడం వల్ల ఇప్పుడున్న వేలాది మంది ఆపరేటర్లను ప్రభుత్వం తొలగిస్తూ నిర్ణయించడం సరైనది కాదని తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని తీసుకుపోతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మొబైల్ డిస్పెన్సి యూనిట్ జిల్లా కమిటీ ఏర్పడింది కమిటీ గౌరవాధ్యక్షులుగా ప్రభాకర్ అధ్యక్షులుగా ఎస్ కేశవయ్య ప్రధాన కార్యదర్శిగా అక్బర్ వలి. కమిటీకి ప్రత్యేక ఆహ్వానితులుగా న్యూ సిటీ ఆటో యూనియన్ కార్యదర్శి బి. రాధాకృష్ణ ఓల్డ్ సిటీ ఆటో యూనియన్ కార్యదర్శి పి మహిమూద్. కార్యదర్శులుగా. చిట్టిబాబు రవికుమార్ పూర్ణచంద్ర రమేష్ షేక్షావలి, డి అక్బర్ నాగేశ్వరరావు, శ్రీనివాసులు.మద్దిలేటి వీరేష్ కమిటీ కోశాధికారిగా ఎస్ఎండి రఫీ ఇంకా 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఆపరేటర్లు పాల్గొన్నారు.

# కల్లూరు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి

- పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి
- కల్లూరు 16 వార్డుల అభివృద్ధిపై సమీక్ష

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని పాణ్యం నియోజకవర్గ కల్లూరు 16 వార్డుల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి ఆదేశించారు. శనివారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బందితో కల్లూరు వార్డుల అభివృద్ధిపై సమీక్షించారు. ముందుగా వార్డుల వారీగా అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం వార్డుల్లో పేర్కొన్న స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లూరు అర్బన్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వాటికి మంచి ఫలితాలు వచ్చేలా అందుకనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరారు. తాగునీటిని సమస్య పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.187 కోట్లు నిధులను మంజూరు చేసిందని, జగన్నాథ గట్టుపై 50 ఎంఎల్‌డి నీటి శుద్ధి కేంద్రానికి రూ.115 కోట్లు, పుచ్చలపల్లి సుందరయ్య పార్కులో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి రూ.22 కోట్లు, కల్లూరు అర్బన్ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.50 కోట్లను ముఖ్యమంత్రి కేటాయించారని, ఈ పనులన్నీ చకచకా జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ఒక్కొక్క వార్డులో ప్రాధాన్యత క్రమంలో రూ.50 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం లభించేంత వరకు ఎద్దడి తలెత్తకుండా అప్పటిలోపు తాత్కాలిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో సమస్యలను ఒక్కటొక్కటిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, వార్డుల్లో పేర్కొన్న సమస్యలను సైతం త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నగరపాలక సాధారణ నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రణాళికలను ఎప్పటికప్పుడు రూపొందిస్తున్నామని, రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చిన్నపాటి సమస్యలను తమ అధికారుల దృష్టికి వచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నామని, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సైతం చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశం అనంతరం.. 20వ వార్డు బద్రినాథ్ నగర్ నందు రూ. 50 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, ఎంఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీ.జీ. భరత్



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించి మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు. విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొందించాలన్నారు...అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు.. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు పాత మీటర్ ఉండాలి, స్మార్ట్ మీటర్లు వద్దు



- ఇంటింటికి స్టిక్కర్లు అతికించిన సిపిఎం కార్యకర్తలు

మన గళం,కర్నూలు సిటి : మాకు పాత మీటర్ ఉండాలి స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ సిపిఎం కార్యకర్తలు ఈరోజు కల్లూరు 33వ వార్డులో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు ప్రజల నుండి విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె సుధాకరప్ప నగర కమిటీ సభ్యులు జి ఏసు కల్లూరు కార్యదర్శి జె శ్రీనివాసులు ఏ గోవిందు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపిందని చంద్రబాబు నాయుడు ఎన్నికలలో బాదుడే బాదుడు అంటూ అనేక బహిరంగ సభల్లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేసారని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంటు చార్జీలు తగ్గిస్తానని కరెంటు చార్జీలు పెంచనని వాగ్దానం చేశాడని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు ట్రూ ఆఫ్ చార్జీలు పెంచి ప్రజలపై 20 వేల కోట్ల రూపాయలు భారం మోపడమే కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చంద్రబాబు నాయుడు తూచా తప్పకుండా ఇంటింటికి స్మార్ట్ మీటర్లు పెట్టడం కోసం సిద్ధపడడమే కాకుండా ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు అంగళ్లు షాపింగ్ మాల్స్ లాంటి వాటికి స్మార్ట్ మీటర్లు బిగించడం ద్వారా నెలకు 3000 రూపాయలు వచ్చే కరెంటు బిల్లు 30 వేల దాకా వస్తుందని వారు తెలిపారు ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు పగలగొట్టండి అని చెప్పిన నారా లోకేష్ బాబు ప్రస్తుతము దగ్గరుండి మీటర్లను బిగించడం జరుగుతుందని ఎన్నికలలో ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారిపోయిందని వారు తెలిపారు స్మార్ట్ మీటర్లు పెట్టడం వల్ల రాబోయే కాలంలో రీఛార్జి సిస్టం మరియు టైమ్ ఆఫ్ స్కేల్స్ వచ్చి ప్రజలపై మరింత భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై భారలు పెరిగాయని కానీ ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం లేదని వారు తెలిపారు వెంటనే స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామచంద్రుడు లక్ష్మన్న పెద్ద రమేష్ గోపాల్ మద్దిలేటి సుంకన్న చిన్న కుమార్ తదితరులు హాజరయ్యారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం.



మన గళం డోన్ ఆదివారం 25.5.25 ఎస్ కే పి హై స్కూల్ దగ్గర నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున పాత బస్టాండ్,ఎస్ కె పి స్కూల్, రైల్వే స్టేషన్ రోడ్డు, షాది ఖానా,సుందర్ సింగ్ కాలనీ, డీఎస్పీ ఆఫీస్,ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు సరఫరా లో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు కావున ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనది.

# ఆదోని పట్టణ ప్రజా సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం - సిపిఎం



మన గళం : ఆదోని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి లోకేశ్వరి గారికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ ,తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, వీరేష్, వెంకటేష్ ,తదితరులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతూ ఆదోని నిత్య కళ్యాణం పచ్చ తోరణం మాదిరి రెండవ ముంబై గా ప్రసిద్ధి గాంచిన పట్టణంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా విలయతాండవం చేస్తున్నాయని వారు తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికై ఆదోని పట్టణ జనాభాకు అనుగుణంగా పట్టణంలో మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. పట్టణంలో కూలడానికి సిద్ధంగా ఉన్న పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి పునర్ నిర్మించాలని వారు తెలిపారు. పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులు వెంటనే ప్రారంభించాలని,పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రభుత్వమే ఉచితంగా సిటీ స్కాన్, ఎమ్మారై కేంద్రాన్ని ఏర్పాట

ఆదివారం
25 - 05 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

పొగాకు రైతుల సాగుగాథలు

బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెంలో కౌలు రైతు ఆత్మహత్య! ముప్పాళ్ళ మండలంలో కౌలు రైతు ఆత్మహత్య! ఇంకొల్లు మండలంలో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం! ఎందుకిలా జరుగుతున్నది? సుమారు 90 నుండి 150 రోజులు కష్టపడి ఆటుపోట్లను తట్టుకొని పొగాకు పంట సాగు చేశారు. పంట వేయక ముందు వివిధ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో రైతాంగం చుట్టూ తిరిగి 'నల్ల బర్లీ వేయండి. గత సంవత్సరం రేటు ఇంకా రెండు మూడు సంవత్సరాలు ఉంటుంది' అని ప్రోత్సహించారు. ఫలితంగా పొగాకుతో పాటు ఇతర పంటలు వేసే రైతులు అన్నీ వదులుకొని నల్ల బర్లీ పొగాకు ఒక్కటే సాగు చేశారు. గత సంవత్సరం రేటు సంగతి పైవాడికెరుక. ఇప్పుడు ఎంతో కొంతకు కొనే నాథుడు కూడా లేడు. పైగా సంవత్సరం అంతా ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు, ఎరువులు, పురుగు మందుల షాపుల నుంచి అరువు తెచ్చిన రైతులు, కౌలు రైతులు చివరకు కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోతున్నారు. భార్య మెడలో బంగారాన్ని తాకట్టు పెట్టినా సరిపోక అప్పుల వారికి మొహం చూపించలేకపోతున్నారు. కనీసం అడుగు ఆకు అమ్మయినా కూలి డబ్బులు తీరుద్దామంటే అది కూడా దారుణంగా ఉంది. అడుగు ఆకు కోస్తే క్వింటాకి రూ.5000 కూలి అయింది. ఆ అడుగు ఆకుని కంపెనీకి అమ్ముకుంటే కేవలం రూ.2500 వచ్చిందంటే పంట పండించడానికి అయిన ఖర్చు, కూలి కలిపి రాకపోయినా.. కూలీలకైన ఖర్చన్నా రాకపోగా అందులో సగం డబ్బు మాత్రమే వచ్చింది. వీటన్నింటి వలన ప్రత్యేకించి కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

నేడు రైతులు కేజీ పొగాకును 30 రూపాయల నుండి 100 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు. ఆ కేజీ పొగాకుతో కనీసం 1250 నుండి 2000 సిగరెట్ల వరకూ తయారవుతాయి. అంటే ఒక్కొక్క సిగరెట్టుకు 0.7 గ్రాముల నుండి ఒక గ్రాము వరకు పొగాకు వాడతారు. ఈ క్రమంలో కొంత వృధా అయినా తక్కువలో తక్కువగా సగటున 1250 సిగరెట్లు వస్తాయి. ఒక్కొక్క సిగరెట్టు సగటు ధర రూ.10 అనుకున్నా కేజీ పొగాకు ద్వారా ఉత్పత్తి అయిన 1250 సిగరెట్లను అమ్ముకుంటే కంపెనీకి రూ.12,500 వస్తాయి. రైతులకు పొగాకు కోసం రూ.30 నుండి రూ.100 పోతాయి. అంటే ఒక కేజీ పొగాకు ద్వారా రూ.12,400 ఆదాయం కంపెనీకి వస్తుంది. ఒక ఎకరాకు 12 నుండి 13 క్వింటాళ్ళు పొగాకు పండిస్తున్నారు. అంటే క్వింటా రూ.10,000 చొప్పున 12 క్వింటాళ్లు కొన్నారనుకుంటే రైతులకు రూ.1,20,000 వస్తున్నాయి. రైతు పెట్టిన పెట్టుబడి ఎకరాకు రూ.లక్ష 50 వేలు అయ్యింది. దాంతో రైతుకు ప్రతి ఎకరాకు రూ.30 వేల నుండి రూ.50 వేలు నష్టం వస్తుంది. అదే కంపెనీకి కేజీ పొగాకుతో చేసిన 1250 సిగరెట్లు అమ్ముకోవడం ద్వారా రూ.12,400 వస్తుంది. ఎకరా పొగాకు ద్వారా కంపెనీకి రూ.12 లక్షల 40 వేల ఆదాయం వస్తుంది. ఈ అంకెలు కొంచెం నమ్మడానికి కష్టంగా ఉంటుంది. కానీ ఐటిసి కంపెనీ అనేక వ్యాపారాలు చేస్తుంది. ఇంటర్నెట్‌లో లభించిన సమాచారం మేరకు 2024 సంవత్సరంలో కంపెనీ రూ.20 వేల 751 కోట్ల నికర లాభం పొందింది. ఆ కంపెనీకి రూ.91,826 కోట్ల విలువ గలిగిన స్థిరాస్తులున్నాయి. ఐటిసి కంపెనీ సీఈఓ జీతం నెలకు రూ.రెండు కోట్ల పైనే. అంటే గంటకు రూ.10 లక్షలు జీతం. మన రైతు సంవత్సరం అంతా ఎండనకా వాననకా ఆరుగాలం కష్టపడి పనిచేసినా%ా%ఆయన గంట జీతం అంత కూడా సంపాదించలేకపోతున్నాడు.

క్యాడ్బరీ పరిస్థితి కూడా అలాగే వుంది. నేడు అంతర్జాతీయ మార్కెట్లో కోకో గింజలు కేజీ రూ.800 నుంచి రూ.900 రూపాయలు తక్కువ కాకుండా కొంటున్నారు. కానీ మన రాష్ట్రంలో మాండలిస్ కంపెనీ ఈ కోకో గింజలను కేవలం 450 రూపాయలకే కొంటున్నది. ఒక కేజీ కోకో గింజల నుంచి 800 గ్రాముల కోకో నిబ్స్ వస్తాయి. 400 నుండి 500 గ్రాముల కోకో లిక్విడ్ వస్తుంది. వంద గ్రాముల కోకో చాక్లెట్‌లో 70 గ్రాముల కోకో పదార్థాలుంటాయి. వంద గ్రాములు కోకో లిక్విడ్‌తో పది చాక్లెట్లు వస్తాయి. అలాగే మిల్క్ షేక్ అయితే 12 నుంచి 16 ముక్కలు వస్తాయి. చాక్లెట్లు ఒక కేజీకి సుమారుగా 150 ముక్కలు వస్తాయి. అంటే తక్కువలో తక్కువ కంపెనీకి రూ.16 వేలు వస్తాయి. కానీ రైతుకి ఇస్తున్నది కేజీకి రూ.450 మాత్రమే. అంటే రైతుకిచ్చిన దానికి అదనంగా 40 రెట్లు లాభం కంపెనీకి వస్తుంది. మాండలిస్ కంపెనీ 2022-2023లో రూ.1176 కోట్ల నికర లాభం పొందగా, 2023-2024లో రూ.2020 కోట్ల నికర లాభాలు సంపాదించింది. ఆ కంపెనీ కూడా రూ.5.76 లక్షల కోట్ల విలువ కలిగిన ఆస్తులున్నాయి. ఈ కంపెనీ షేర్ విలువ కూడా 64.14 డాలర్లకు పెరిగింది. ఈ మధ్య కాలంలో చాక్లెట్ల ధర 22 శాతం నుండి 30 శాతం వరకు పెంచారు. క్యాడ్బరీ కంపెనీ ఎమ్.డి స్థాయి అధికారుల జీతాలు నెలకు రూ.64 లక్షల నుండి రూ.96 లక్షల మధ్యలో ఉన్నాయి. అలాగే ఇతర ఉన్నతాధికారులు జీతాలు కూడా లక్షల్లో ఉన్నాయి. కానీ ఈ కంపెనీల లాభాలకు, స్థిరాస్తులకు, ఉన్నతాధికారుల జీతాలకు ముడి పదార్థమే మూలం. ఆ ముడి పదార్థం లేకపోతే కంపెనీ లేదు. లాభాలు లేవు. ఆస్తులు కూడా ఉండవు. కానీ ఆ ముడి పదార్థం పండించే రైతులు, కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారు. వున్న కొద్దో గొప్పో ఆస్తులను కూడా అమ్ముకుంటున్నారు. చివరకు ఆత్మాభిమానంతో అప్పుల వారికి మొహం చూపించలేక అప్పులు తలుచుకుంటూ ఆప్తులను, భార్యాబిడ్డలను కూడా వదులుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు. కంపెనీలు లాభాలతో కోట్లకు పడగలెత్తుతుంటే, పొగాకు సాగు చేసిన కౌలు రైతులు చివరకు ఆత్మహత్య చేసుకుని పాడెక్కుతున్నారు. డబ్బు కంటే విలువైనది ప్రాణం. ఆ విలువైన ప్రాణాన్ని రైతాంగం బలవంతంగా తీసుకుంటున్నారంటే ప్రభుత్వం, ప్రజలు, సభ్యసమాజం ఆలోచించాలి. మీటింగ్‌కి వెళ్తున్నారా అని వెటకారంగా పలకరించటం, మంత్రిగారి దగ్గరికి వెళ్తున్నారా, కొనుగోలు ఇంకా ఆలస్యం అవుతుందని హెచ్చరించడం, ధర్నా చేస్తున్నారా ధర ఇంకా పడిపోతుందని బ్లాక్ మెయిల్ చేయడం. ఇదీ కంపెనీల ప్రతినిధులు గ్రామాల్లో చేసే ప్రచారం. వాస్తవంగా పొగాకు వేయమని ప్రజల్లో ప్రచారం చేసి, నమ్మించి మోసం చేసినందుకు ఈ కంపెనీ ప్రతినిధుల మీద ఐపిసి సెక్షన్ 426 కేసు పెట్టాలి. ఇప్పటికీ వ్యవసాయ శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి సమక్షంలో కంపెనీల ప్రతినిధులు పలు దఫాలు చర్చించారు. అయినా కొనుగోలు వేగవంతం కాలేదు. మంత్రులు చర్చల తర్వాత కూడా కంపెనీలు కొనుగోళ్లు చేయటం లేదు. అంటే ప్రభుత్వ పాత్రని అనుమానించాల్సి వస్తుంది. ఈ పరిస్థితుల్లో... పొగాకు సాగుదారులందరూ ఐక్యంగా పోరాడితేనే పంటకు గత సంవత్సరం ధర సాధించగలుగుతారు.

# జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి**

**- జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మన గళం, నంద్యాల కలెక్టరేట్ : గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామా ల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడం తోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణం




మన గళం డోన్ ఇచ్చిన హామీలు మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణమని మున్సిపల్ పట్టణాలలో 20% ఆస్తి (ఇంటి) పన్నులు పెంచుతూ తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం ఉపసంహరించాలని సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కొండపేటలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు టి.శివరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఇంటి పన్ను 20% పెంచుతూ గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.దీని వలన పట్టణ ప్రజలపై అదనపు బారం పడుతుందని ఎన్నికలలో తెలుగుదేశం కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని,పన్నులు పెంచబోమని హామీలు ఇచ్చారని మేనిఫెస్టోలో కూడా పెట్టారన్నారు. ఇప్పుడు ఇచ్చిన మాట తప్పి మరో 20 శాతం ఇంటి పన్నులు పెంచుతూ రీ సర్వే చేయించి 463 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై మోపడానికి ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గం అన్నారు.గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసి జీవో 198 విడుదల చేసిందని గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచుతున్నదన్నారు. ఇప్పటికే ప్రతి సంవత్సరం 15% పన్నులు పెరుగుతున్నాయని గత ఐదు సంవత్సరాలలో సుమారు 100% పన్ను పెరిగిందని ఇది ఇంటి యజమానుల మీదనే కాకుండా అద్దెదారులపైన కూడా పరోక్ష ప్రభావం పడుతుందన్నారు.కరెంటు చార్జీలు,రిజిస్ట్రేషన్ చార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదన్నారు.అధికారం లోకి వస్తే లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వాలంటరీలను తొలగించబోమని వారి వేతనాలను 10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చాక వాలంటరీలను తొలగించారని మునుపు ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయనంత దుర్మార్గంగా వివోఏ లను స్కీమ్ వర్కర్లను ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తూ వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం రోడ్డు పాలు చేస్తున్నదని బియ్యం వాహనాలను రద్దు చేయడంతో వాటిపై ఆధారపడిన దాదాపు 20,000 మంది వాహన డ్రైవర్లు హెల్పర్ల ఉపాధి అంధకారమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు మారాలని హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని పెంచిన ఇంటి పన్నుల జీవోను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి.కొండయ్య,నాయకులు ఏవి.భాస్కర్ రెడ్డి,బి.నాగమద్దయ్య ఎస్.ఎ.చిన్న రెహమాన్,ధనుంజయ గౌడు తదితరులు పాల్గొన్నారు

# క్రెడాయ్ ఎక్స్ పో లో..రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జీ.వెంకటేష్



మన గళం,కర్నూలు సిటి : నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో క్రెడాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్డర్ లతోపాటు రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. నగరంలోని ఎస్టిబీసి కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షోలో ఏర్పాటు చేసిన స్టాల్స్ వివరాలను బిల్డర్లు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ క్రెడాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్స్ యజమానులు తమ స్టాల్స్ వద్దకు ఆయనను సాధారణంగా ఆహ్వానించి శాలువాలు కప్పి సన్మానించారు. అలాగే వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు సిబ్బంది రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను సన్మానించారు. ఈ సందర్భంగా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన నమూనా భవనాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పరిశీలించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూల్ నగరం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఐకాన్ సిటీగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పరిశ్రమల ఏర్పాటుతోపాటు వివిధ రంగాలకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని వివరించారు. అలాగే కర్నూలు నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో క్రెడాయి ఆధ్వర్యంలో ప్రాపర్టీ అండ్ బిల్డ్ టెక్ షో పేరుతో మెగా ఈవెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ లతోపాటు రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాల స్టాల్స్ ,రుణాలు ఇచ్చేందుకు వీలుగా వివిధ బ్యాంకు అధికారులు, సిబ్బంది ఒకే చోట ఉండటం అభినందనీయమని తెలిపారు. కర్నూల్ నగరం రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కర్నూల్ నగరంలో బిల్డర్లు ఆధునిక హంగులతో కాంప్లెక్సు నిర్మించడం ద్వారా కర్నూల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. అలాగే ప్రజలకు నమూనా భవన నమూనాలను చూపించి వారి అభిరుచులకు అనుగుణంగా భవనాలను అన్ని అనుమతులతో, న్యాయబద్ధంగా ప్రాపర్టీని కస్టమర్లకు ఇవ్వడం జరుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు.

# సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్టు కోసం జరిగే ఆందోళనకు సంపూర్ణ మద్దతు




మన గళం డోన్ సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్ట్ కోసం జరిగే ప్రతి ఆందోళన కు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు స్పష్టం చేశారు.స్థానిక నక్కీ రామన్న భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కే రామాంజనేయు లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో కి రాకముందు వ్యవసాయ భూముల గురించి సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతాడు తప్ప అధికారం లోకి వచ్చిన తర్వాత వాటి గురించి మాట్లాడడని వారు ఆరోపించారు గుండ్రేవుల, అలగనూరు రిజర్వాయర్ గోరుకల్లు రిజర్వాయర్ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు ఉమ్మడి కర్నూలు జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు ను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్న అన్నారు బడా కాంట్రాక్టర్ల కు లబ్ధి కలిగేలా అమరావతి కట్టడాలు చేపట్టారని అమరావతి నిర్మాణానికి సిపిఐ వ్యతిరేకం కాదని ఉన్నారు పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల ద్వారా రాయలసీమకు నీళ్లు ఇస్తావు చెప్పడం ఇక్కడి ప్రజలను మోసం చేయడమే అని వారు అన్నారు కృష్ణా జలాల బోర్డును రాయలసీమ జిల్లాలో ఏర్పాటు చేయాలని అన్నారు హంద్రీనీవా ప్రాజెక్టు స్థిరీకరణ కు కృషి చేయాలని స్పష్టం చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శ్రీకృష్ణ కమిటీ శివరామకృష్ణ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఏ ప్రాంతంలోని వనరులతో ఆ ప్రాంత అభివృద్ధికి కృషి%ఱ% చేయాలని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం 9పైన స్వరం పెంచితే తప్ప ప్రత్యేక హోదా సాధ్యం కాదని అన్నారు ఈనెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రాజెక్ట్ పైన జరుగుతున్న ఆందోళన కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు గోదావరి కృష్ణ పెన్నా నదులు అనుసంధానం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు

ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు సంవత్సరమైనా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైన దానికి నిరసనగా జూన్ 2న తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ ఏకపక్ష నిర్ణయాలతోనే మొన్న జరిగిన ఎన్కౌంటర్లను ప్రభుత్వ హత్యలుగా సిపిఐ భావిస్తున్నట్లు అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ సుంకయ్య, కే రాధాకృష్ణ, డోన్ మండల కార్యదర్శి బి నారాయణ, జిల్లా సమితి సభ్యులు ఎస్ పులి శేఖర్, డోన్ పట్టణ సహాయ కార్యదర్శులు ఎన్.కె రామ మోహన్, ఎం పుల్లయ్య పాల్గొన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (23.05.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన దమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.


# ఆదోని లో వినియోగదారుల రక్షణ మండలి తనిఖీలు



మన గళం,ఆదోని : వినియోగదారుల సంరక్షణే దేయంగా వినియోగదారుల రక్షణ మండలి తనిఖీలు నిర్వహించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఈ తనిఖీలు జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రి,రైతు బజార్, వివిధరకాల వ్యాపార సముదాయాల్లో సంబంధిత అధికారులు ఈ తనిఖీలు నిర్వహించారు. ట్రేడ్, కమర్షియల్ టాక్స్, ఫుడ్ సేఫ్టీ , లైసెన్సులు లేకుండా, తుకాల్లో తేడాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వినియోగదారుడు ఎక్కడా కూడా తన హక్కులను కోల్పోకుండా, మోసపోకుండా చూడడమే వినియోగదారుల సంరక్షణ మండలి ముఖ్యోద్దేశం అని ఆ మండలి సభ్యులు, తెలిపారు. వినియోగదారుల సంరక్షణ మండలి లో అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి డివిజన్లో రెండుసార్లు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. వినియోగదారులకు జరుగుతున్న మోసాల గురించి ఫిర్యాదు చేసినా, లేదా సుమోటోగా గాని తనిఖీలు నిర్వహిస్తామని మండలి సభ్యులు తెలిపారు. ఆదోనిలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజనాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించామన్నారు. ఆసుపత్రి భోజనం నాణ్యతపై అధికారులకు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆసుపత్రిలో పంపిణీ చేస్తున్న భోజనాన్ని టెస్టింగ్ కి పంపుతున్నట్లు అధికారులు తెలిపారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు





మనగళం శ్రీశైలం : ఈ రోజు (24.05.2025) సాయంత్రానికి త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతుంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 36 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక నుంచి కూడా భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. 29 తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.

# ఊయల సేవ





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.05.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (24.05.2025) శ్రీ కృష్ణణ్ మరియు వారి బృందం, తణిసంద్ర, బెంగుళూరు (కర్ణాటక) వారిచే భరతనాట్యం ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భరతనాట్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతిప్రార్థన, లింగాష్టకం, శివాష్టకం, శివ తాండవం, శంభో శివ శంభో, మహాదేవశంభో, జతిస్వరం, నమశ్శివాయతే తదితర గీతాలకు కృష్ణణ్, తులసీ శ్రీవాస్తవ, తేజస్విని తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళ పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# భారత్‌లో ఐఫోన్‌లు తయారు చేస్తే..

మన గళం భారత్‌లో ఐఫోన్‌ల తయారీ ప్రయత్నాలపై ట్రంప్ మరో సారి వార్నింగ్ ఇచ్చారు. అమెరికాలో తప్ప ఎక్కడ ఐఫోన్‌లు తయారు చేసినా 25 శాతం సుంకం తప్పక విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు."అమెరికన్లు కొనే ఐఫోన్‌లను అమెరికాలోనే తయారు చేయాలి. ఈ విషయాన్ని నేను టిమ్‌కుక్‌తో గతంలోనే చెప్పా. ఇండియానే కాదు.. ప్రపంచంలో ఎక్కడా వీటిని తయారు చేయకూడదు. ఇది కుదరకపోతే యాపిల్ సంస్థ కనీసం 25 సుంకాన్ని అమెరికా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ధన్యవాదాలు" అని సూటిగా చెప్పేశారు. ఈ పోస్టు తరువాత యాపిల్ షేర్లు భారీ కుదుపునకు లోనయ్యాయి. ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో షేర్ల ధర 2.5 శాతం మేర తగ్గింది. యూఎస్ స్టాక్ ఫ్యూచర్స్ కూడా నష్టాల బాట పట్టాయి. ప్రత్యేకంగా ఓ కంపెనీని టార్గెట్ చేస్తూ సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉందా అన్న అంశంలో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ట్రంప్ వ్యాఖ్యలపై యాపిల్ ఇంకా స్పందించాల్సి ఉంటుంది. చైనాపై ట్రంప్ భారీ సుంకాలు విధించాక యాపిల్ తన ఐఫోన్ తయారీ కార్యకలాపాలను భారత్‌లో చేపట్టేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్‌లో అమెరికాకు చేరే ఐఫోన్‌లు దాదాపుగా భారత్‌లోనే తయారవుతాయని అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వివిధ రంగాలకు చెందిన తయారీ కార్యకలాపాలను అమెరికాలోనే చేపట్టాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఈ క్రమంలోనే సుంకాల కొరడా ఝుళిపిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అమెరికాలో తయారు చేసే ఐఫోన్‌ల ధరలు భారీగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ధరకు మూడు రెట్ల మేర ఐఫోన్ ధర పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాపిల్ సంస్థ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్‌లో ఇప్పటికే ఫాక్స్‌కాన్ తన తయారీ కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సిద్ధమైంది. ప్రస్తుతం ఐఫోన్‌లను తమిళనాడు, కర్ణాటక, తెలంగాణలోని యూనిట్‌లలో అసెంబుల్ చేస్తున్నారు.

# ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా..?




మన గళం పరిమితికి మించి ఆదాయం పొందుతున్న వారందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. రాబడి వచ్చే వ్యక్తులు, కంపెనీలు, సంఘాలు.. ఇలా అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఆ ఏడాదిలో సంపాదించిన ఆదాయ వివరాలు తెలియజేస్తూ ఆదాయపు పన్ను శాఖకు ఐటీఆర్ (ఇన్ కంట్యాక్స్ రిటర్న్లు) దాఖలు చేయాలి. ఆ శాఖ అధికారులు దాన్ని పరిశీలించి, మీ కట్టాల్సిన పన్నును నిర్ధారణ చేస్తారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఐటీఆర్ ను జూలై 31లోగా సమర్పించాలి. దీని కోసం ఐటీఆర్ 1 నుంచి 7 వరకూ వివిధ రకాల ఫారాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఎవరు ఏ ఐటీఆర్ ఫారం సమర్పించాలో ఇప్పుడు తెలుసుకుందాం. మన దేశంలో ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఏడు రకాల ఐటీఆర్ ఫారాలను ఆదాయపు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. వ్యక్తుల నుంచి కంపెనీల వరకూ కేటగిరీల వారీగా వీటిని వినియోగించాలి. ముఖ్యంగా తాము ఏ ఫారం సమర్పించాలో చెల్లింపుదారులకు తెలియాలి. దీని వల్ల సకాలంలో ఐటీఆర్ దాఖలు చేయడంతో పాటు, తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తప్పుతుంది. జీతం పొందే ఉద్యోగులు, ఫీలాన్సర్లు, నిపుణులు తమ ఆదాయానికి అనుగుణంగా పన్ను కట్టాలి. వీరిని జనరల్, సీనియర్ (60-80 ఏళ్లు), సూపర్ సీనియర్ (80 ఏళ్లకు పైగా)గా విభజించారు. వీరిలో రూ.50 లక్షల వరకూ జీతం రూపంలో ఆదాయం పొందే వారు ఐటీఆర్-1 (సహజ్), మూలధన లాభాలు, బహుళ ఆస్తులున్న వారు ఐటీఆర్-2, వ్యాపారం, ప్రొఫెషన్ నుంచి ఆదాయం వచ్చే వారు ఐటీఆర్-3, అలాగే సెక్షన్లు 44ఏడీ, 44ఏడీఏ, 44 ఏఈ కింద ఊహాజనిత ఆదాయం కోసం ఐటీఆర్-4 (సుగమ్)ను దాఖలు చేయాలి. హెచ్ యూఎఫ్ అంటే అవిభక్త కుటుంబం అని అర్థం. దీన్ని చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. ఒక హిందూ వ్యక్తి పెళ్లిచేసుకున్నప్పుడు అతడి కుటుంబం దీనికి కిందకు వస్తుంది. హిందువులతో పాటు జైనులు, సిక్కులు, బౌద్ధులు కూడా హెచ్ యూఎఫ్ లను ఏర్పాటు చేసుకోవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే ఉమ్మడి పూర్వీకులతో కలిసి ఉన్న కుటుంబ యూనిట్ అని చెప్పవచ్చు. వీరు తమ ఆదాయ వనరులను బట్టి ఐటీఆర్-2, ఐటీఆర్-3, ఐటీఆర్-4 ఫారాలను సమర్పించాలి.

# యోగాంధ్ర 2025 సంవత్సరానికి సంబంధించినటువంటి కార్యాచరణ ప్రణాళిక సమావేశం





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈరోజు మండల పరిషత్ కార్యాలయము నందు యోగాంధ్ర 2025 సంవత్సరానికి సంబంధించినటువంటి కార్యాచరణ ప్రణాళిక అనగా ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగ నెల యోగ మాసము అనేటువంటి కాన్సెప్ట్ లో ప్రభుత్వ వారు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు ఆదేశాల ప్రకారంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వ తారీఖున నిర్వహించుటకు మన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేయుట కోసము మండలం యొక్క కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అవగాహన సమావేశము నిర్వహించడమైనది ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు అందరూ ఎమ్మార్వో గారు ఎండిఓ గారు హెల్త్ డిపార్ట్మెంట్ ఎంఈఓ ఈవోపీఆర్ డాడి అదేవిధంగా ఏపిఎం మొదలైన మండల స్థాయి అధికారులు అందరూ కలిసి సమీక్ష నిర్వహించుకొని గ్రామస్థాయిలో కూడా పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి ప్రజలలో యోగా నిర్వహణ కార్యక్రమాలపై అవగాహన కల్పించి వారు కూడా యోగాను ప్రాక్టీస్ చేసే విధంగా యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా రిజిస్ట్రేషన్ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామాలలో యోగా చేయుటకు సరైనటువంటి ప్రదేశములను గుర్తించవలనని యోగ శిక్షకులను తయారు చేయవలెనని ఆదేశాలు ఇవ్వడమైనది ఈ కార్యక్రమాలన్నీ కూడా ప్రజలందరూ కూడా తెలుసుకొని సొంతంగా రిజిస్ట్రేషన్ చేయడానికి అధికారులు మీ దగ్గరికి వచ్చినప్పుడు సహకరించి రిజిస్ట్రేషన్ చేసుకొని యోగా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది

# ఈ టాటా నుంచి మరో ప్రీమియం హ్యాచ్‌బ్యాక్..

మన గళం కొత్త ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ కోసం బుకింగ్‌లు వచ్చే నెల జూన్ 2 నుండి ప్రారంభమవుతాయి. అయితే వాహనం డెలివరీ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై కంపెనీ ఇంకా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. టాటా మోటార్స్ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్ లాంచ్ అయింది. ఈ వాహనం 2020 లో కస్టమర్ల కోసం ప్రారంభించింది. ఇప్పుడు ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ దాని మొదటి ప్రధాన అప్‌డేట్‌తో వస్తోంది. కొత్త ఆల్ట్రోజ్ కొత్త డిజైన్, కొత్త ఫీచర్లతో ప్రారంభించింది. ఈ కారులో స్మార్ట్, ప్యూర్, క్రియేటివ్, అకంప్లిష్డ్ ఎస్ మరియు అకంప్లిష్డ్ ప్లస్ ఎస్ అనే ఐదు వేరియంట్లు విడుదలయ్యాయి. భద్రత కోసం టాటా మోటార్స్ నుండి వచ్చిన ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్‌లో 6 ఎయిర్‌బ్యాగులు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, సీట్ బెల్ట్ రిమైండర్‌తో కూడిన 3 పాయింట్ల జూ= వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. దీనితో పాటు, ఈ కారులో స్మార్ట్ డిజిటల్ స్టీరింగ్ వీల్, రిమోట్ కీలెస్ ఎంట్రీ, ఆల్ డోర్ పవర్ విండోస్, మల్టీ డ్రైవ్ మోడ్‌లు, ఐడిల్ స్టార్ట్/స్టాప్ వంటి ఫీచర్లను కంపెనీ అందించింది. 12.8 సెకన్లలో 0 నుండి 100 కి వేగవంతం అయ్యే కొత్త టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ మోడల్, 200 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.2-లీటర్ రెవోట్రాన్ పెట్రోల్ ఇంజిన్‌తో శక్తిని పొందుతుంది. ఈ కారును 5 స్పీడ్ మాన్యువల్, 5 స్పీడ్ ఆటోమేటిక్ 6 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో కొనుగోలు చేయవచ్చు. 5 రంగుల ఎంపికలలో ప్రారంభించిన కొత్త టాటా ఆల్ట్రోజ్ పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో 345 లీటర్ల బూట్ స్పేస్ ఉంటుంది. అయితే జిఎన్‌జి+ వేరియంట్ 210 లీటర్ల బూట్ స్పేస్ కలిగి ఉంటుంది. ఇప్పుడు ఆల్ట్రోజ్ కొత్త ఫ్రంట్ గ్రిల్, కొత్త ఫ్రంట్ బంపర్, డ్యూయల్ టోన్ 16 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్ (సెగ్మెంట్‌లో మొదటిది) తో అందుబాటులో ఉంటుంది. ఈ కారులో జంట 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, నావిగేషన్ మ్యాప్ వ్యూతో కూడిన డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటాయి.

# ఆర్‌సీబీకి బిగ్ షాకింగ్ న్యూస్..




మన గళం, సన్‌రైజర్స్ హైదరాబాద్ల జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును 42 పరుగుల తేడాతో ఓడించి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 231 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా బెంగళూరు కేవలం 189 పరుగులకు ఆలౌట్ అయింది. ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఒక షాకింగ్ న్యూస్ వచ్చింది. జట్టులోని కీలక బ్యాట్స్‌మెన్లలో ఒకరైన టిమ్ డేవిడ్‌కు గాయం అయినట్లు తెలుస్తోంది. ప్లేఆఫ్స్ కీలక మ్యాచ్‌లు సమీపిస్తున్న తరుణంలో ఈ గాయం వార్త ఆర్సీబీ శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. టిమ్ డేవిడ్, తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌లో ఆర్సీబీకి ఎన్నో కీలక విజయాలను అందించాడు. డెత్ ఓవర్లలో అతను చేసే తుఫాన్ బ్యాటింగ్ జట్టు స్కోరును భారీగా పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అలాంటి కీలక ఆటగాడు గాయం బారిన పడటం జట్టుకు పెద్ద ఎదురుదెబ్బగా పరిగణించవచ్చు. గాయం తీవ్రతపై ఇప్పటి వరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. అయితే, అతను ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియదు. ఒకవేళ టిమ్ డేవిడ్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు దూరమైతే, అతని స్థానంలో ఏ ఆటగాడిని తీసుకుంటారు అనేది ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌కు పెద్ద సవాలుగా మారనుంది. ఈ సీజన్‌లో ఆర్సీబీ అద్భుతమైన ప్రదర్శనతో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ (అతని గాయం నుంచి కోలుకుంటే), ఇతర విదేశీ ఆటగాళ్లు మంచి ఫామ్‌లో ఉన్నారు. అయితే, టిమ్ డేవిడ్ లేని లోటు జట్టు బ్యాలెన్స్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ముఖ్యంగా లోయర్ ఆర్డర్‌లో అతను చేసే దూకుడు బ్యాటింగ్, ఫినిషర్‌గా అతని పాత్ర చాలా కీలకం. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు అత్యంత ఒత్తిడితో కూడినవి. ఇలాంటి సమయంలో ఒక కీలక ఆటగాడు గాయపడటం జట్టు ప్రణాళికలను మార్చాల్సి వస్తుంది. టిమ్ డేవిడ్ గాయం తీవ్రతపై త్వరలో స్పష్టత వస్తుందని, అతను ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండాలని ఆర్సీబీ అభిమానులు ఆశిస్తున్నారు. అతని ఫిట్‌నెస్ గురించి పూర్తి వివరాలు తెలిసే వరకు ఆర్సీబీ అభిమానుల్లో ఆందోళన కొనసాగే అవకాశం ఉంది.

# ఫాస్టెస్ట్ సెంచరీతో ఇంగ్లీషోళ్లనే గజగజ వణికించేశాడుగా..



మన గళం, ఈ మ్యాచ్‌లో బెన్నెట్ ప్రదర్శన అతని కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో అతని రెండవ శతకం. అలాగే ఇదే అతని అత్యధిక స్కోరుగా నిలిచింది. అతని ఈ ఫియర్ లెస్ బ్యాటింగ్, జింబాబ్వే క్రికెట్‌కు ఒక ఆశాకిరణంలా నిలిచింది. క్రికెట్ ప్రపంచంలో ఓ జింబాబ్వే ప్లేయర్ సంచలనం సృష్టించాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే యువ బ్యాటర్ బ్రయాన్ బెన్నెట్ అద్భుత ఇన్నింగ్స్‌తో 139 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ట్రెంట్ బ్రిడ్జ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో బెన్నెట్ చూపిన ప్రతిభ, అతని దేశానికి ఒక గొప్ప గుర్తింపును తెచ్చింది. ఇంగ్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 565 పరుగుల భారీ స్కోరును డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన జింబాబ్వేకు బ్యాటింగ్ సవాలుగా మారింది. ఈ సమయంలో, బ్రయాన్ బెన్నెట్ క్రీజ్‌లోకి వచ్చి ధైర్యంగా, దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 143 బంతుల్లో 139 పరుగులు సాధించాడు. ఇందులో 26 ఫోర్లు ఉన్నాయి. అతని బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 97.20గా ఉండటం విశేషం. ఇది టెస్ట్ క్రికెట్‌లో జింబాబ్వే బ్యాటర్ సాధించిన అత్యంత వేగవంతమైన శతకం (97 బంతుల్లో సెంచరీ)గా మారింది.అతను తన ఇన్నింగ్స్‌లో పలు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ముఖ్యంగా కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (42)తో కలిసి 65 పరుగుల భాగస్వామ్యాన్ని, ఆ తర్వాత సీన్ విలియమ్స్ (25)తో కలిసి 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ పరుగులు జింబాబ్వే ఇన్నింగ్స్‌కు ఒక మంచి పునాది వేశాయి. అయితే, బెన్నెట్ అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, జింబాబ్వే జట్టు 265 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో జింబాబ్వేను ఫాలో ఆన్ ఆడిస్తోంది. రెండవ ఇన్నింగ్స్‌లో బెన్నెట్ కేవలం 1 పరుగు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ మ్యాచ్‌లో బెన్నెట్ ప్రదర్శన అతని కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో అతని రెండవ శతకం. అలాగే ఇదే అతని అత్యధిక స్కోరుగా నిలిచింది. అతని ఈ ఫియర్ లెస్ బ్యాటింగ్, జింబాబ్వే క్రికెట్‌కు ఒక ఆశాకిరణంలా నిలిచింది. బ్రయాన్ బెన్నెట్ భవిష్యత్తులో జింబాబ్వే క్రికెట్‌లో ఒక కీలక ఆటగాడిగా మారతాడని నిస్సందేహంగా చెప్పవచ్చు.

# వారి లోటును పూడ్చడం కష్టమే




మన గళం, సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల స్థానాలను భర్తీ చేయడం అనుకున్నంత తేలికేం కాదని టీమిండియా ప్రధాన కోచ్ గౌతం గంభీర్ స్పష్టం చేశాడు. ప్రపంచ క్రికెట్‌లోనే రోహిత్, విరాట్‌లు అసాధారణ ఆటగాళ్లు అని కొనియాడాడు. వీరిద్దరూ ఏకకాలంలో టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం జట్టుపై ప్రభావం చూపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. అయితే ఏ ఆటగాడికైనా ఏదో ఒక సమయంలో ఆట నుంచి తప్పుకోవాల్సి ఉంటుందన్నాడు. కోహ్లి, రోహిత్‌లను రిటైర్మెంట్ నిర్ణయం మార్చుకోమని ఎవరూ కూడా చెప్పలేరన్నాడు. ఇది వారి వ్యక్తిగత నిర్ణయమన్నారు. ఇక భారత క్రికెట్‌పై వీరిద్దరూ తమదైన ముద్ర వేశారన్నాడు. వీరి లేని లోటు జట్టుపై స్పష్టంగా కనపడుతుందన్నాడు. కానీ ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లతో కూడిన భారత క్రికెట్ దీని నుంచి త్వరలోనే బయటపడుతుందనే నమ్మకాన్ని గంభీర్ వ్యక్తం చేశాడు. భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదన్నాడు. గతంలో కూడా పలువురు సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ ప్రకటించినప్పడూ స్వల్ప వ్యవధిలో భారత బ్యాటింగ్ పుంజుకున్న విషయాన్ని గుర్తు చేశాడు. ఈసారి కూడా యువ ఆటగాళ్లు వీరి లోటును పూడ్చడం ఖాయమన్నాడు. అయితే ఇది అనుకున్నంత సులువు కాదని గంభీర్ అభిప్రాయపడ్డాడు. రానున్న ఇంగ్లండ్ సిరీస్ తమకు సవాల్ వంటిదేనన్నాడు. కీలక ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగుతుండడంతో జట్టు కాస్త ఒత్తిడిలో ఉన్న విషయం వాస్తవమేనన్నాడు.

# సత్తా చాటిన హార్దిక్ పాండ్య



మన గళం, కిందటి ఐపిఎల్ సీజన్‌లో హార్దిక్ పాండ్య సారథ్యంలోని ముంబై ఇండియన్స్ అత్యంత పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. అద్భుత కెప్టెన్సీతో గుజరాత్ టైటాన్స్‌కు ఐపిఎల్ ట్రోఫీ సాధించి పెట్టిన హార్దిక్‌ను ముంబై ఇండియన్స్ అనూహ్య రీతిలో సొంతం చేసుకుంది. అతన్ని జట్టులోకి తీసుకోవడమే కాకుండా రోహిత్ శర్మను తప్పించి హార్దిక్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. కానీ గుజరాత్‌ను ముందుండి నడిపించిన హార్దిక్ ముంబై కెప్టెన్‌గా మాత్రం పూర్తిగా తేలిపోయాడు. సీజన్ 2024లో ముంబై చెత్త ప్రదర్శనతో నిరాశ పరిచింది. దీంతో హార్దిక్ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తాయి. అతన్ని తప్పించి రోహిత్ శర్మ లేదా సూర్యకుమార్ యాదవ్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ ఊపందుకుంది. కానీ ముంబై యాజమాన్యం మాత్రం హార్దిక్‌పైనే నమ్మకాన్ని ఉంచింది. సీజన్ 2025లో మళ్లీ హార్దిక్‌కే సారథ్యం అప్పగించింది. మరోవైపు హార్దిక్ సారథ్యంలో బరిలోకి దిగిన ముంబై ఆరంభ మ్యాచుల్లో పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచింది. వరుస ఓటములతో సతమతమైంది. దీంతో మరోసారి హార్దిక్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్ని విమర్శలు వచ్చినా హార్దిక్ ఒత్తిడికి గురికాలేదు. తన పని తాను చేసుకుంటూ ముందుకు పోయాడు. సీనియర్లు రోహిత్ శర్మ, బుమ్రా, సూర్యకుమార్‌ల సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాడు. అసాధారణ కెప్టెన్సీతో జట్టులో కొత్త జోష్‌ను నింపాడు. సహచరుల్లో ఎప్పటికప్పుడూ ఉత్సాహాన్ని నింపుతూ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. ఒక దశలో ప్లేఆఫ్ మాట అటుంచి కనీసం టాప్8లోనైనా నిలుస్తుందా లేదా అని భావించిన ముంబైని ఏకంగా టాప్4లో నిలిపి విమర్శకులు నోళ్లను మూయించాడు. ముంబై ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసిందంటే దానికి ప్రధాన కారణం హార్దిక్ సారథ్య నైపుణ్యమే కారణమని చెప్పాలి. కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టును ముందుండి నడపించాడు. సహచరులు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, రజత్ పటిదార్‌ల మాదిరిగానే తన జట్టును ప్లేఆఫ్‌కు చేర్చి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తాడు. ప్రస్తుతం ముంబై ఆటను గమనిస్తే మరోసారి ఐపిఎల్ ట్రోఫీని సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా ఉన్న ముంబైకి హార్దిక్ అద్భుత కెప్టెన్సీ తోడు కావడంతో ముంబై టైటిల్ ఫేవరెట్‌గా మారింది.

# సెమీస్‌లో శ్రీకాంత్
## క్వార్టర్‌ఫైనల్లో ఉత్కంఠ విజయం



మన గళం, భారత వెటరన్ షట్లర్, పురుషుల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 2023 తర్వాత తొలిసారి ఓ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఈ ఏడాది థారులాండ్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరుకున్న శ్రీకాంత్.. 2023లో స్విస్, మకావు ఓపెన్‌లో సెమీస్‌కు చేరుకున్నాడు. కౌలాలంపూర్ స్పోర్ట్స్ సిటీలో జరుగుతున్న మలేషియా మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో మెరిసిన శ్రీకాంత్ మళ్లీ సెమీఫైనల్లో కాలుమోపాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో ఫ్రాన్స్ ఆటగాడు టోమ జూనియర్‌పై మూడు గేముల మ్యాచ్‌లో శ్రీకాంత్ గెలుపొందాడు. 74 నిమిషాల పాటు ఉత్కంఠ సాగిన మ్యాచ్‌లో కిదాంబి శ్రీకాంత్ 24-22, 17-21, 22-20తో పైచేయి సాధించాడు. గతంలో రెండు సార్లు టోమ చేతిలో ఓడిన శ్రీకాంత్.. మలేషియా మాస్టర్స్‌లో అతడికే చుక్కలు చూపించాడు. తొలి గేమ్‌లో 10-11తో విరామ సమయానికి ఓ పాయింట్ వెనుకంజ వేసిన శ్రీకాంత్ ద్వితీయార్థంలో పుంజుకున్నాడు. ప్రతి పాయింట్‌కు ఆధిక్యం చేతులు మారిన మ్యాచ్‌లో 22-22 వరకు నువ్వా నేనా అన్నట్టు సాగింది. ఆఖర్లో వరుసగా రెండు పాయింట్లు సాధించిన శ్రీకాంత్ తొలి గేమ్‌ను ఖాతాలో వేసుకున్నాడు. రెండో గేమ్‌ను టోమ 21-17తో గెల్చుకుని లెక్క సమం చేశాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ సైతం ఉత్కంఠ రేపింది. విరామ సమయానికి 7-11తో తడబాటుకు గురైన శ్రీకాంత్.. ఆ తర్వాత గొప్పగా పుంజుకున్నాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310